# భయం వద్దు... మీకు మేమున్నాం..మీ చెంత మేము..!!

**భద్రకాళి చెరువుకు గండితో ప్రమాదం లేదు..**

**అన్ని జాగ్రతలు చేపట్టాం...!**

**యావత్ పోలీస్ యంత్రాంగం మీ కోసం ఉంది...**

**వరంగల్ నగర ప్రజలకు పోలీస్ కమిషనర్ ఎ.వి. రంగనాథ్ అభయం..**



వరంగల్ క్రైం, జూలై 29 (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ నగర నడిబొడ్డున గల భద్రకాళి చెరువుకు గండి పడడం వల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరమేమి లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ స్పష్టం చేశారు. గండి పడిన ప్రాంతాన్ని జిల్లా అధికార యంత్రాంగంతో పాటు వరంగల్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సి.పి. మాట్లాడుతూ.. భయం వద్దు.. మీకు మేమున్నాం.. మీ చెంత మేము ఉన్నాం.. మా పోలీస్ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు మీకు ఆశ్రయం కల్పించడానికి ముందు ఉంటుందన్నారు.

భద్రకాళీ చెరువుకు గండి పడిందని ప్రజలు కలవరపడాల్సిన అవసరమేమి లేదన్నారు. చెరువు దిగువ ప్రాంతాలకు కూడా ప్రమాదేమేమి ఉండదన్నారు. అయితే ముందు జాగ్రత్త చర్యగా మాత్రమే సమీప కాలనీలను ప్రజలను ఖాళీ చేయిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్టు చెప్పారు. చెరువుకు పడ్డ గండి కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం జరుగకుండా అన్నీ పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. వరద ఉధృతి తగ్గించేందుకు ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న నీటిని దారి మళ్లించే చర్యలతో పాటు నిలిపి వేయించే చర్యలు తీసుకుంటున్నట్లు వరంగల్ సీపీ వివరించారు. ఇప్పటికైతే ప్రమాదేమమి లేదని తేల్చి చెప్పారు. అయినప్పటికీ చెరువు పరిసర ప్రాంతాల్లో పోలీసుల పర్యవేక్షణ జరుపుతున్నారని, డ్రోన్ ల ద్వారా కలెక్టర్ కూడా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వరంగల్ సీపీ రంగనాథ్ తెలిపారు.



## మొహర్రం మత సామరస్యానికి ప్రతీక

**-మంత్రి గంగుల కమలాకర్**

కరీంనగర్, జూలై 29 (వాయిస్ టుడే): మొహర్రం సందర్భంగాపాత బజార్ లో పీరిలపండుగ వేడుకలో పాల్గొని మంత్రి గంగుల కమలాకర్ ప్రత్యేక ప్రార్దనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణాలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రం పండుగను అందరూ కలిసి మెలసి ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సందర్శకులకు మజ్జిగ పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో బారాసా నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమీ, కార్పొరేటర్లు బండారి వేణు, తోట రాములు,షర్ఫు, బర్కత్ అలీ,మైనార్టీ నగర అధ్యక్షులు శౌకత్ అలి, నవాజ్, అజ్మాత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ, కడం ప్రాజెక్టులపై ప్రభుత్వం నిర్లక్షం తగదు



నిర్మల్ బ్యూరో (వాయిస్ టుడే) జూలై 29: వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి,స్వర్ణ ప్రాజెక్టు వద్ద బిఎస్పి నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ మీడియా తో మాట్లాడుతు.. ప్రభుత్వం పాలకుల నిర్లక్షం వల్లనే జిల్లాలో ఉన్న కడం, స్వర్ణ ప్రాజెక్టులు ఏందుకు అబివృద్ధి చేయడం లేదని ప్రశ్నించడం జరిగింది, కడంలో ప్రాజెక్టు గేట్లు లేవక పొగ,స్వర్ణ ప్రాజెక్టు గేట్లు దిగలేదు అంటే ఎంత నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నరొ ప్రజలు గమనిస్తున్నారుఅన్నారు, బిఎస్పి జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ భారీ వర్షాలతో నీట మునిగిన పంట పోలాలను,రోడ్డులను,కల్వల్టులను,చెక్ డ్యాములను పరిశీలించారు.జిల్లాలో గతంలో 12 గ్రామాలు మునిగాయి అని,బారీ వర్షానికి వందలాది ఏకరాలు నీటమునిగాయని,విద్యుత్తు స్తాంభాలు,ట్రాన్స్ పార్మర్లు నేలకొరిగాయని, కాని గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండ ముందస్తు చర్యలు తీసుకోవడంలో విపలం ప్రభుత్వం అయినారని విమర్శించారు. భారీ వర్షాలతో రోడ్లన్నీ జలమయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నీట మునిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు ఎలాంటి సహాయక చర్యలు చేపట్టలేదని విమర్శించారు. గతంలో నిర్మల్ జిల్లా లో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు తీసుకోవడంలో జిల్లా యంత్రాంగం విఫలమైందని విమర్శించారు.ప్రభుత్వం స్పందించి త్వరితగతిన ముంపుకు గురి అయిన రైతులకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వీరితో పాటు నిర్మల్ నియొజక వర్గ ఇంచార్జి నిమ్మ గణేష్, మహిళ కన్వీనర్ లక్మి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్షీ నేర రాజన్న,మహ్మద్ ఫరాన్ ,మండల నాయకులు రాములు,భూమన్న ,గంగామని,కరుణ పాల్గొన్నారు,

## బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన తేళ్ల హరికృష్ణ



కూకట్ పల్లి, జూలై 29(వాయిస్ టుడే ) బిజెపి పార్టీ కరీంనగర్ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ని బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించి నియామక ఉత్తర్వులు జారీచేసిన జాతీయ నాయకత్వం, ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ బీసీ వికాస్ సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, బీసీ సమాజ్ జర్నలిస్ట్ ఫోరం సభ్యులు తేళ్ల హరికృష్ణ పునరావాస కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి: సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా .



## పునరావాస కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి: సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా

భద్రాచలం, జూలై 29, గోదావరి వరదల బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ప్రజలకు సదుపాయాలు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకత్వ బృందం శనివారం భద్రాచలం లోని పునరావాస కేంద్రాలను సందర్శించింది. అక్కడ అందుతున్న సదుపాయాలను గురించి బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ ను కోరారు. పునరావాస కేంద్రాల్లో తమకు సమయానికి భోజనం సరిగా అందటం లేదని, సౌకర్యాలు కల్పించడంలో జాప్యం జరుగుతుందని సీపీఐ నాయకులతో భాదితులు తమ ఆవేదన ను వ్యక్తం చేశారు. పునరావాస కేంద్రాల్లో పాలు, బ్రెడ్ ఇవ్వాలని, దోమల నివారణకు జెట్ కాయిల్స్ అందజేయాలని సీపీఐ నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. దోమ తెరలు కూడా పంపిణీ చేయాలని కోరారు. వరదల్లో నష్ట పోయిన బాధితులకు ప్రతి కుటుంబానికి 25 వేలు పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు మారెడ్డి శివాజీ, బత్తుల నరసింహులు, మీసాల భాస్కరరావు, లంకపల్లి విశ్వనాథ్, ఎస్ వి ఎస్ నాయుడు తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలి

**- మంత్రికి వినతిపత్రం అందజేత**

కరీంనగర్ జూలై 29(వాయిస్ టుడే): జిల్లా కేంద్రంలో కో ఎడ్యుకేషన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కు బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా పరిధిలో సిరిసిల్లలో మాత్రమే కో ఎడ్యుకేషన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉన్నదన్నారు. జిల్లా కేంద్రంలో మహిళ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉన్న అందులో 40 శాతం ఎస్సీ లకు కేటాయించారని తెలిపారు. ప్రస్తుతం డిమాండ్ గల ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్, కంప్యూటర్ సైన్స్ కోర్సులతో కళాశాల ఏర్పాటు చేస్తే విద్యార్థులు ఈ కోర్సులు చదివి ఉపాధి పొందుతారని తెలిపారు. రాష్ట్ర మంత్రి ఈ విషయాన్ని చొరవ చూపించి కళాశాల ఏర్పాటును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి కరీంనగర్ కు పాలిటెక్నిక్ కళాశాలతో పాటు జేఎన్టీయూని తీసుకువస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాశ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనంద్, బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధాను సంజీవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోయిని ప్రశాంత్, బియ్యాని తిరుపతి, బీసీ నాయకులు. వెంకన్న గౌడ్, జ్యోత్, అజయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిరాల ప్రాజెక్టు తెగిపోవడం చాలా బాధాకరం

**సిరాల బాధితుల సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం చేసేలా చూస్తాం: మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి**



అదిలాబాద్: సిరాల ప్రాజెక్టు తెగిపోవడం చాలా బాధాకరమని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు శనివారం ఆయన ముధోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి తో కలసి నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలో ని సిరాల గ్రామంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు పద్దెనిమిది వందల యాభై ఎకరాలకు సాగు నీరు అందిచే వందకు పైగా సంవత్సరాలుగా ఉన్న చెరువు తెగిపోవడం చాలా బాధగా ఉందని సిరాల తెగిపోవడం తో దానితో పాటు మరో మూడు చెరువులు తెగిపోవడం జరిగిందని ఇందులో గ్రామం తోపాటు గుడి కూడా మునిగిపోవడం జరిగిందని ఆయన అన్నారు ఎవ్వరు అధైర్య పడవద్దని అందరిని ఆదుకుంటామని అన్నారు మరోవైపు ఈ సమస్యను ఈ నెల 31 వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తా అని భారీ వర్షంకు నిత్యావసర వస్తువులు కూడా తడిసిపోవడం జరిగిందని ప్రజలకు నిత్యావసర వస్తువులు కూడా అందిస్తామని అన్నారు.

## చలో యాదవ యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ!




గోదావరిఖని, జూలై 29 (వాయిస్ టుడే న్యూస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చెలకాని వెంకట్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గోదావరిఖని యాదవ సంఘం ఆఫీసులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చలో హైదరాబాద్ యుద్ధ భేరి కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలకు చెందిన యాదవులకు 22 ఎమ్మెల్యే సీట్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జనాభా ప్రాతిపదికన 18 శాతం సీట్లు కేటాయించాలన్నారు. యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులను కేటాయించాలని ప్రభుత్వానికి పేర్కొన్నారు. ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యాదవులకు ఎస్.ఎన్.టీ రిజర్వేషన్లు ఇవ్వాలని పేర్కొన్నారు. యాదవ విద్యావంతుల విద్యాభివృద్ధికి ఉపాధి అవకాశాలతో పాటు ప్రత్యేక నిధిని కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దూదిమెట్ల రాజేందర్, బాలరాజ్ యాదవ్, యాదవ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, రామగుండం నగర యాదవ సంఘం అధ్యక్షులు పాతపెల్లి రవి కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మెండే లింగయ్య యాదవ్, న్యాయవాది వేల్పుల మురళీధర్ యాదవ్, కొమ్మ చందు యాదవ్, ఆవుల రాజేష్ యాదవ్, కొమ్ము కుమార్ యాదవ్, బోయిని మల్లేష్ యాదవ్, ఐలయ్య యాదవ్, జాగిరి రాజయ్య యాదవ్, ముస్కే రవికుమార్, మామిడి సత్యం యాదవ్ తదితరులు ఉన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షునికి సంఘం సన్మానం చేశారు.

# గోదావరి వరద బాధితులను పరామర్శించిన బిజెపి నాయకులు



భద్రాచలం, జూలై 29: భద్రాచలం పట్టణంలోని గోదావరి వరద పునరావాస కేంద్రమైన జూనియర్ కాలేజీలో ఉన్న వరద బాధితులను భారతీయ జనతా పార్టీ నాయకులు పరామర్శించారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సమయాను కూలంగా భోజన సదుపాయం చేయటం లేదని, చిన్నపిల్లలు దోమలకు బాధపడుతున్నారని వారు వివరించారు. వెంటనే వారి సమస్యలను సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి , మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రాజు బెహరా, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బోడ సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ములిసేట్టి నిఖిల్, మండల ప్రధాన కార్యదర్శి చెలుబోయిన వెంకన్న, త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులులి దేవరపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు లిసూరత్ సుదర్శన్, గడ్డం శ్రీహరి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జయరాజు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్మండల ఉపాధ్యక్షులు కొణిజర్ల ముక్తేశ్వరరావు, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు అల్లాడి వెంకటసుబ్బయ్య, ముత్యాల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కశవ తదితరులు పాల్గొన్నారు.

# కందుల సంధ్యారాణి గోధారమ్మకి మహహారతి



పెద్దపల్లి జిల్లా జూలై 29 (వాయిస్ టుడే న్యూస్): గోధారమ్మ శాంతించాలని చీరె,సారెతో మొక్కులు చెల్లించుకున్న బి.ఆర్.ఎస్ నాయకులు కందుల సంధ్యారాణి. రాష్ట్రవ్యాప్తంగా గత పది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వాగులు, చెరువులు పొంగి పొర్లి గోదావరి ఉగ్రరూపం దాల్చింది అన్నారు బి.ఆర్.ఎస్ నాయకులు కందుల సంధ్యారాణి. గోధావరి ఉధృతి పెరగడంతో లోతట్టు పరివాహక ప్రాంతాలన్నీ నీట మునిగాయన్నారు.

పొయిన ఎడాది కుర్షిన వర్షాలకీ రామగుండం ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలైన సప్తగిరి కాలని, గంగానగర్, లింగాపూర్, విలేజ్ రామగుండం ప్రాంతాలు నీట మునిగి భారీ నష్టం వాటిల్లిందన్నారు. ఈ సారి అలాంటి పరిస్థితి రాకూడదని గోధారమ్మకి మొక్కుకోని అమ్మవారికి చీరె,సారె పసుపు కుంకుమలతో మొక్కులు చెల్లించారు.

ఈ సంద్భంగా ఆమె మాట్లాడుతూ.... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజలకి ఎలాంటి నష్టం కలుగకుండా అంతా సుఖశాంతులతో విలసిల్లే విధంగా గోధారమ్మ శాంతించాలని కోరుకున్నారు. గతంలో బీడు భూములు నెర్రబారిన నేలలతో ఉన్న తెలంగాణని కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి పాడిపంటలతో సస్యశామలం చేసీ రైతు బాందవుడుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా ఏసు లత, క్రిష్ణవేణి, పుష్ప, చైతన్య, చంద్రకల, సౌందర్య, లక్ష్మీ, భాగ్యలక్ష్మి, రాజమ్మ, పద్మ, సుమలత ,కనుక లక్ష్మీ, స్వప్న, తిరుపతి, రమేష్, అంజి, సునీల్, అజయ్, హరీ, కిరణ్ తదితరులు పాల్గోన్నారు.